క్లుప్తంగా

నేడు 'డయల్ యువర్ డీఎం'

తాడిపత్రి అర్బన్: ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు స్వీకరణ కోసం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించను న్నట్లు ఆర్టీసీ డీఎం జి.ఎల్.శంకర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రయాణికులు విలువైన సూచనలు, సలహాలను అందజేయాలని ఆయన కోరారు.

ఎక్స్‌రే మిషన్ వితరణ



వైద్యులకుఎక్స్‌రే మిషన్ అందజేస్తున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి ఏరియా ప్రభుత్వాస్పత్రికి అర్జాస్ స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు రూ.14 లక్షలు విలువ చేసే ఎక్స్‌రే మిషన్‌ను వితరణ చేశారు. గురువారం స్థానిక ఆస్పత్రిలో సంస్థ ప్రతినిధులైన రాజేష్ రంజన్, సాంబశివారెడ్డి ఎక్స్‌రే మిషన్‌ను వైద్యులు ఏఎండీ ఎజ్దాన్, ప్రభాకర్‌నాయుడులకు అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ శివశంకర్ రావు, ఏపీవీవీపీ నోడల్ అధికారి ప్రదీప్‌కుమార్, ప్రోగ్రామ్ అధికారి శ్రీరంగం శేషాద్రి పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

పామిడి: పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ రమ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయంలో పాఠకుల ఉపయోగార్థమైన మెటీరియల్, ఉద్యోగ ఉపాధికి సంబంధించిన కాంపిటెటివ్ మెటీరియల్‌పై సమీక్షించారు. గ్రంథాలయ అధికారి సీ వెంకటలక్ష్మి , పాఠకులు పాల్గొన్నారు.

50 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

బుక్కరాయసముద్రం: మండల ంలోని రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న ఈఈఈ, మెకానికల్ విభాగానికి చెందిన 50 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి తెలిపారు. టాటా స్టీవ్ ప్రతినిధులు ఇటీవల కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారన్నారు. మెకానికల్ విభాగానికి చెందిన 36 మంది, ఈఈఈ విభాగానికి చెందిన 14 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, టీపీఓ,యాజమాన్యం అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపిక



గేట్స్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం బెంగళూరుకు చెందిన ప్రముఖ కస్టమర్ సర్వీస్ కంపెనీ 24 బై 7 క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇంటర్వ్యూలకు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు హాజరయ్యారు. కంపెనీ హెచ్‌ఆర్‌లు జీడీ, ఇంటర్వ్యూ, ఓరల్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన ఒక్కొక్కరికి రూ. 3 లక్షల నుంచి రూ. 3.5 లక్షలు వార్షిక వేతనం వస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికై న విద్యార్థులను గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ సురయ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తన్వీర్ అభినందించారు.

పరామర్శ

పామిడి: పట్టణంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మాజీ వార్డు మెంబర్ ఆదినారాయణ(60) మృతిచెందారు. గురువారం ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం.వీరాంజనేయులు తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

'మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం'



చిన్నవడుగూరులో సమావేశమైన బూత్ కమిటీ సభ్యులు

పెద్దవడుగూరు: మండలంలోని చిన్నవడుగూరులో పోలింగ్ బూత్‌లో ఏజెంట్ పాత్ర ఏమిటి అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ శేఖర్, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, నాయకుడు మధు ఏజెంట్ పాత్రపై వివరించారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, వలంటీర్లు , గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

మూడు ముక్కలాట మాకొద్దు!

- వైఎస్సార్‌సీపీలో చేరిన 20 టీడీపీ కుటుంబాలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పెద్దపప్పూరు మండలం కొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రిలో ముజావర్లు, మౌలాలిలకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: మూడుముక్కలాట మాకొద్దంటూ మండలంలోని కొత్తపల్లిలో టీడీపీ నాయకులు గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. జగనన్న పాలన మెచ్చి పార్టీలోకి వచ్చిన వారిని ఎమ్మెల్యే కేతిరెడ్డి సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి అండగా ఉంటానన్నారు. పార్టీలోకి చేరిన నరేంద్రనాయుడు, జయచంద్రనాయుడు, మరో 20 కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలైన తాము టీడీపీ, జనసేన, బీజేపీలలో ఏ పార్టీ పేరు చెప్పుకోవాలో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఎలాంటి పొత్తులు లేకుండా, 98 శాతం హామీలను నెరవేర్చిన సీఎం జగన్ పాలనలో ఉండాలనే తాము వైఎస్సార్‌సీపీ చేరామన్నారు. విషయం తెలుసుకున్న జేసీ వర్గీయుల్లో గుబులు పుట్టింది. పార్టీలో చేరిన వారిలో నరేంద్రర్ నాయుడు, నారాయణస్వామి, జయచంద్ర నాయుడు, పెద్దన్న, ఆంజనేయులు, ఓబులేసు, రాఘవేంద్ర, నారాయణ స్వామి, అశిత్తు, రామక్రిష్ణ, రామాంజనేయులు, అనిల్‌కుమార్, సుంక ప్రసాద్, భాషా తదితరులున్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ నారాయణ, నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

తాడిపత్రిటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కోమలి గ్రామానికి చెందిన మూగిరెడ్డి గారి అనురాధకు రూ.60 వేలు, గన్నెవారిపల్లిలో పల్లా దీపాలికి రూ.16 వేలు, ఆలూరు నాగసుమలతకు రూ.60 వేలు, చిన్నపోలమడ సోమలతకు రూ.36 వేలు, దిగువపల్లి దూదేకుల మహబూబ్‌బాషాకు రూ.36 వేలు, కొనగుంటపల్లి రాగిపిండి చిన్నరామిరెడ్డికి రూ.17 వేలు, బొందలదిన్నె మనశ్వనికి రూ.60 వేలు, చుక్కలూరు రాజేశ్వరికి రూ.56 వేలు, వెంకటరెడ్డిపల్లి హైమావతికి రూ.32 వేలు, గంగాదేవిపల్లి బయన్నకు రూ.48 వేలు, బోడాయిపల్లి జయరామిరెడ్డికి రూ.20 వేలు, కొత్తపల్లి రజాక్‌వలికి రూ.12 వేలు, కొనగుంటపల్లి రామిరెడ్డికి రూ.46 వేలు, గన్నెవారిపల్లి ఈశ్వరమ్మకు రూ.4.60 లక్షలు, గన్నెవారిపల్లి రమాదేవికి రూ.24 వేలు, యర్రగుంటపల్లి ఆదినారాయణరెడ్డికి రూ.75 వేలు, అయ్యవారిపల్లి రంగభాష్కర్‌కు రూ.90 వేలు, గన్నెవారిపల్లి హనుమంతరాజుకు రూ.56 వేలు, గన్నెవారిపల్లి పెద్దసుబ్బయ్యకు రూ.60 వేలు, గన్నెవారిపల్లి మంగళ ఓబయ్యకు రూ.18 వేలు, బొందలదిన్నె కుమారికి రూ.32 వేలు, వెలమకూరు నాగలింగేశ్వరరెడ్డికి రూ.18 వేలు, చిన్నపోలమడ మంగళ వెంకటేష్‌కు రూ.35 వేలు, పెద్దపోలమడ వెంకటనారాయణకు రూ.60 వేలు విలువ చేసే చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, నాయకులు ఆలూరు రామేశ్వరరెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, కొనుగుంటపల్లి వెంకటరామిరెడ్డి, బ్రాహ్మణపల్లి శివారెడ్డి, పాపిరెడ్డి, కిషోర్‌రెడ్డి , శ్రీనివాసులు, హనుమంతరెడ్డి, ఫయాజ్‌బాషా, జావేద్, కంచం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముజావర్లు, మౌలాలిలకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ముజావర్లు, మౌలాలిలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి అందజేశారు. మండలంలోని చిన్నపొడమల వద్ద వారికి పట్టాలను ఇచ్చారు. వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఫయాజ్‌బాష, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



పెద్దపప్పూరులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: వచ్చ ఎన్నికల్లో మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామమని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయిప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన పెద్దపప్పూరు, కొత్లపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఉపాధి పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి,ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీలు మేకల సరోజ, నారాయణ,సర్పంచు ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

యాడికి: విధి నిర్వహణలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవింద్ గౌడ్ సూచించారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని నగరూరు హెల్త్ క్లినిక్‌ను సిబ్బందితో కలసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను లక్షలు వెచ్చించి నిర్మించటమే గాకుండా వైద్య సిబ్బందిని నియమించిందన్నారు. ఎన్‌హెచ్‌ఎం టాస్క్ ఫోర్స్ టీం హేమలత, జెరీనాభేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఏకు ప్రభుత్వ గుర్తింపుపై హర్షం

తాడిపత్రి అర్బన్: ఏపీ వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంపై అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గంగాధర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథ్‌రెడ్డి గురువారం హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కృషి వల్ల యూనియన్‌కు గుర్తింపు లభించిందన్నారు. వైఎస్సార్‌టీఏ సంఘం ఉపాధ్యాయులు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. యూనియన్ నాయకులు చెన్నారెడ్డి, రంగేశ్వరయ్య, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మినారాయణ, రమేష్‌రెడ్డి, హబీబ్ పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

యల్లనూరు: మండలంలోని వేములపల్లి, నిట్టూరు, మేడికుర్తి, పెద్దమల్లేపల్లి, యల్లనూరు, తిరుమలాపురం, చిలమకూరు, కోడిమూర్తి, అచ్యుతాపురం, పాతపల్లి, జంగంపల్లి, వెన్నపూసపల్లి, గడ్డంవారిపల్లి, మల్లాగుండ్ల తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు శుక్రవారం ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి గురువారం తెలిపారు. ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నియోజకవర్గ పరిశీలకుడు రమేష్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారన్నారు. ఎంపీపీ , సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

గార్లదిన్నె: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. హెచ్‌ఎం సుంకన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గట్టు రామక్రిష్టారెడ్డి కుమారులు గోవర్ధన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి మూడేళ్లుగా పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి అందజేస్తున్నారన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష రాసే 103 మంది విద్యార్థులకు అట్ట, పెన్నులు, స్కేల్, పెన్సిల్, రబ్బర్, మెండర్, కాంపస్ తదితర పరీక్ష సామాగ్రి అందజేశారన్నారు.

తప్పిన పెను ప్రమాదం

యాడికి: తిరుపతి నుంచి గుంతకల్లు వైపు వెళ్తున్న ఓ కారు ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి చెట్టుకు ఢీ కొని గుంతలో పడింది. వివరాలు చిత్తూరు జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో తాడిపత్రి, రాయలచెరువు మీదుగా గుంతకల్లుకు వెళ్తుండగా.. మోడల్ స్కూల్ వద్ద యాడికి పోయే లింక్ రోడ్ ఎదురుగా చెట్టుకు ఢీ కొని కారు గుంతలో పడింది. ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో రాయలచెరువు గ్రామానికి చెందిన విక్రమ్ నాయుడు గుంతలో పడి ఉన్న వారిని తన ద్విచక్ర వాహనంలో రాయలచెరువు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా వచ్చేది జగన్ ప్రభుత్వమే



హెచ్.సోదనపల్లిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న సమన్వయికర్త ఎం.వీరాంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

నార్పల: ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని శింగనమల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, కార్యకర్తలతో కలసి మండలంలోని దుర్గం, సిద్దరాచర్ల, బోయకొట్టాల, గొల్లపల్లి, బండ్లపల్లి, మాలవాండ్లపల్లి, బొమ్మకుంటపల్లి, బి.పప్పూరు, మంగపట్నం, సోదనపల్లి, గుంజేపల్లి, గంగనపల్లి, ముచ్చుకుంటపల్లి, గూగూడు, నడింపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు వివరించారు. వారు మాట్లాడుతూ టీడీపీ అపద్దపు హామీలు, పొత్తులతో ప్రజలను మోసం చేయడానికి వస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో టీడీపీని నమ్మొద్దన్నారు. 2014లో చంద్రబాబు ఒక్క కూడా హామీలను నేరవేర్చలేదన్నారు.జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనం దోచుకున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నికల ముందు చెప్పిన హామీలన్ని నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. అనంతరం హెచ్.సోదనపల్లిలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్,రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, వ్యవసాయ మండలి చైర్మన్ నాగలింగారెడ్డి, సర్పంచులు రాంభూపాల్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు శంకర్‌యాదవ్, కాటమయ్య, మొరుసు రామణారెడ్డి, డొక్కా క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

తాడిపత్రి: పదోతరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం పరీక్షలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 17 పరీక్ష కేంద్రాల్లో 5,024 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 944 మంది కంపార్ట్‌మెంట్ విద్యార్థులు ఉన్నారు. తాడిపత్రి పట్టణం, మండల పరిధిలో 2,774 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరికి పట్టణంలో 9 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పెద్దవడుగూరు మండలంలో 2 పరీక్ష కేంద్రాల్లో 627 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. పెద్దపప్పూరు మండలంలో 2 పరీక్ష కేంద్రాల్లో 591 మంది విద్యార్థులు, యాడికి మండలంలో 4 పరీక్ష కేంద్రాల్లో 1,030 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కాగా పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలన్నీ ఆయా మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి.

జగనన్నతోనే బడుగులకు న్యాయం



ఉదయ్‌కిరణ్

గుంతకల్లు: వెనుకబడిన తరగతుల వారికి జగనన్న ప్రభుత్వంలోనే సరైన న్యాయం జరిగిందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ స్పష్టం చేశారు. గురువారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బు, నోరు. శక్తి, గుర్తింపు లేనివాళ్లకు ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాల్లో అగ్రపీఠం వేసిన ఏకైక వ్యక్తి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అలాగే బీసీలకు పెద్దపీట వేసిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి చరిత్రకెక్కారని ప్రశంసించారు. టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీలు పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసినా.. జనం వారికి ఓటు వేసే పరిస్థితిలో లేరన్నారు. బీజేపీ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసిందని. ఇక చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీసీలను ఓటర్లుగా మాత్రమే చూసి వారి బ్యాక్ బోన్ విరిచిన ఘనుడు అని విమర్శించారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిలకడ లేని వ్యక్తిగా అని, కేవలం సినిమాల్లో మాత్రమే హీరో అని, రాజకీయాల్లో మాత్రం జీరో అని ఎద్దేవా చేశారు. దీంతో ఈ మూడు పార్టీలు కలిసి వచ్చినా జగన్ సునామీలో కొట్టుకుపోతారన్నారు.

ఆలయ ఆదాయం రూ.3,69,602



చెన్నకేశవస్వామి ఆలయంలో హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

యాడికి: టెంకాయల విక్రయ హక్కు వేలం, హుండీ కానుకల ద్వారా రూ.3,69,602 ఆదాయం వచ్చినట్లు చెన్నకేశవస్వామి ఆలయ ఈఓ దుర్గా ప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన టెంకాయల విక్రయ హక్కువేలంలో మండల కేంద్రానికి చెందిన చిన్నోడు రూ.2,01,000 దక్కించుకున్నారు. ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకూ మండల కేంద్రంలో నిర్వహించనున్న శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ఆలయ ఆవరణలో టెంకాయల విక్రయ హక్కుకు నిర్వహించిన వేలంలో 20మంది పాల్గొన చిన్నోడు వేలం దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. అనంతరం ఆలయంలోని హుండీ కానుకలను లెక్కించగా రూ1,01,000 ఆదాయం వచ్చిందని ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఈఓ దుర్గా ప్రసాద్, అర్చకుడు హరిస్వామి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, అవుకురాజు, రామ్మోహన్, వార్డు మెంబర్లు తిరుపతి, బాలపెద్దయ్య, నాయకులు నాగరాజు, చౌదరి పాల్గొన్నారు.

టీడీపీలో అసమ్మతి జ్వాలలు



బండారు శ్రావణి మాట్లాడుతుండగా సమావేశం నుంచి వెళ్లిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

యల్లనూరు: టీడీపీలో అసమ్మతి జ్వాలలు బయటపడ్డాయి. మండల కేంద్రంలో టీడీపీ, జనసేన నాయకులు ఆత్మీయ సమ్మేళన సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు కొడవండ్లపల్లి జయరామకృష్ణారెడ్డి, తిమ్మంపల్లి మహేశ్వరరెడ్డి, కూచివారిపల్లి వేణుగోపాల్‌నాయుడు, కూచివారిపల్లి పురుషోత్తంనాయుడును స్టేజీమీదకు ఆహ్వానించలేదని నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. సభకు పిలిచి అవమానించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శింగనమల టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి సమక్షంలో ఇంత జరుగుతున్నా.. ఆమె నోరు మెదపలేదన్నారు. టీడీపీ కోసం ఇన్నాళ్లు కష్టపడ్డామని, ఇప్పుడు కొత్తవాళ్లను మాత్రమే స్టేజీపైన కూర్చోబెట్టి మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. టీడీపీలో క్యాడరు, పదవులు లేని వారిని స్టేజీపైకి ఆహ్వానించారన్నారు. ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో టీడీపీకి సహకరించమంటూ సభలో నుంచి బయటకు వెళ్లారు.

ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



గుత్తిలో లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు సచివాలయం, 8వ వార్డు సచివాలయంలో గురువారం లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకున్న 2వ వార్డు సచివాలయం పరిధిలోని 70 మంది లబ్ధిదారులు, 8వ వార్డు సచివాలయం పరిధిలోని 120 మంది లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, కౌన్సిలర్ నరేష్, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్ షాషావలి, గృహ సారథి మైను, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వెల్డింగ్ రవూఫ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్: పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో గురువారం 83 మందికి ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎం జాన్సన్, 25వ సచివాలయ కన్వీనర్ మనోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

గార్లదిన్నె: ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని తహసీల్దార్ లోకేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని కేకే తండాలో రెవెన్యూ అధికారులు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులందరూ ఓటు హక్కు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, ఆర్ఐ లహరి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

గుత్తి: పట్టణంలోని సెబ్ పోలీసు స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సెబ్ సీఐ శివ సాగర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చన్నారు.

సచివాలయం తనిఖీ

పుట్లూరు: మండలంలోని బాలాపురం గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ దస్తగిరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం బాలాపురం, వెంగన్నపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి సమస్యలపై ఆయన ఆరా తీశారు.

ఓటు హక్కు ప్రాధాన్యత తెలుసుకోవాలి

గుంతకల్లు రూరల్: ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఎన్నికల్లో సరైన నాయకున్ని ఎన్నుకోవాలని గ్రామీణ పౌరసేవా సమితి సభ్యులు సూచించారు. గురువారం మండలంలోని కసాపురం ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ పౌర సేవాసమితి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీఎల్‌ఓలు, వయోజన ఓటర్లను పౌరసేవా సమితి సభ్యులు సత్కరించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

తాడిపతి అర్బన్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. గురువారం పట్టణంలోని నందలపాడులోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను గుర్తించి, డ్రైవర్ మల్లిశెట్టి సాయిను అదుపులోకి తీసుకున్నారు. 12 ప్యాకెట్ల రేషన్ బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

పుట్లూరు: మండలంలోని చాలవేముల, కుమ్మనమల, ఎల్లుట్ల, మడుగుపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను గురువారం తహసీల్దార్ మల్లికార్జునస్వామి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక వసతులను ఆయన ఆరా తీశారు. అనంతరం బీఎల్‌ఓలతో ఓటర్ల జాబితాపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్ఐ క్రిష్టప్ప, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

యాడికి: ట్రాక్టర్‌లో తరలిస్తున్న విద్యుత్ స్తంభం తగలడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న మహిళ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. పిన్నేపల్లెకు చెందిన నాగేంద్ర, నాగక్రిష్ణవేణి దంపతులు గురువారం ద్విచక్ర వాహనంలో మండల కేంద్రానికి బయలు దేరారు. యాడికి, పిన్నేపల్లె మధ్యలో కాలనీలో ఏర్పాటే చేసేందుకు ట్రాక్టర్‌లో విద్యుత్ స్తంభాలను తీసుకువస్తుండగా.. ఒక స్తంభం నాగక్రిష్ణవేణి కాలికి తగిలింది. దీంతో ఆమె ద్విచక్ర వాహనంలో నుంచి కిందకు పడింది. గాయపడిన ఆమెను వెంటనే ఆటోలో యాడికి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తాడిపత్రికి తరలించారు.